క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయం లాభసాటి



ర్యాలీ చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

కోట: ప్రకృతి సేద్యం రైతుకు లాభసాటి అని ఆ విభాగం వ్యవసాయాధికారులు అన్నారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కోట మండలం లక్ష్మక్కకండ్రిగలో ప్ర కృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విద్యార్థులతో కలసి ర్యాలీ చేశారు. వారు మాట్లాడుతూ రసాయన మందుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీ తిరుమల, ఎంసీఏ శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి పంట నమోదు చేయాలి



మాట్లాడుతున్న రవీంద్రారెడ్డి

రాపూరు: మండలంలో రైతులు పండిస్తున్న ప్రతి పంటను నమోదు చేయాలని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. రాపూరు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు, సభ్యులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంట చివరి దశలో ఉందన్నారు. ఈ దశలో పంటకు తెగుళ్లు సోకకుండా సస్యరక్షణకు సంబంధించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తులు విక్రయించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సోమసుందర్, సలహామండలి సభ్యులు శంకరయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

చిల్లకూరు: విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చిల్లకూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు గదులను తనిఖీ చేసి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మంచి నీరు బాగా తాగాలని, ముఖ్యంగా విద్యార్థినులు వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

ఎన్‌బీకేఆర్‌లో సాంకేతిక సదస్సు



కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టీలో శుక్రవారం ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో యాక్సియాన్-23 సాంకేతిక సదస్సును కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సదస్సుకు వివిధ కళాశాలల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులు హాజరై 120 వరకు తమ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల ద్వారా విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరితో పంచుకుని నూతన ఆవిష్కరణలకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగం హెచ్‌ఓడీ హరనాథ్‌రెడ్డి, కోఆర్డినేటర్ కామేశ్వరి పాల్గొన్నారు.


కష్టపడి చదివితే ఉజ్వల భవిత



మాట్లాడుతున్న దీనదయాళ్

రాపూరు: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వెంకటాచలం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దీన్‌దయాళ్ పేర్కొన్నారు. రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 48వ వార్షికోత్సవాన్ని శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కష్టపడినవారికే భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి, అత్యధిక మార్కులు సాధించి తల్లిదండ్రులు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌నాయక్, డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ హరినాథ్ పాల్గొన్నారు.

కలెక్షన్ సెంటర్ భవనం పరిశీలన



భవనాన్ని కొలతలు తీస్తున్న అధికారులు

సైదాపురం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్షన్ సెంటర్ భవనాన్ని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎంవీ సుబ్బారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతు ఉత్పత్తి సంఘాలకు రాయితీపై కలెక్షన్ సెంటర్ భవనాలు నిర్మించుకునేందుకు 75 శాతం రాయితీపై రుణాలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పొదలకూరు ఉద్యానశాఖాధికారి ఆనంద్, ఏపీఎం రాధ, జెడ్పీటీసీ సభ్యుడు పోలయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



గూడూరులో ప్రచారానికి వెళుతున్న ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి

వెంకటగిరి: వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన తన నివాసంలో వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లు, క్రియాశీలక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయవద్దన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, తిరుపతి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ పులిప్రసాద్‌రెడ్డి, నేతలు దొంతు బాలకృష్ణ, మురళీకృష్ణ, పి శ్రీనివాసులు, చిట్టేటి హరికృష్ణ, ధనియాల రాధమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి

గూడూరు: ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి శుక్రవారం సాయంత్రం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. పట్టణంలోని వాలయానందపురంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణరెడ్డి, కోశాధికారి హరికృష్ణ, లక్ష్మి, దామోదర్, జీ జీవన్‌కుమార్ ప్రచారం చేశారు. అలాగే రెండో పట్టణంలోని నరశింగరావుపేట తదితర ప్రాంతాల్లోనూ ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ముమ్మరంగా ప్రచారం చేశారు.

అడగక ముందే..ఓటర్లే చెపుతున్నారు!

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుభిక్ష పాలనతో, ఓటర్లను, ఓట్లేయండని అడగక ముందే ఓట్లేస్తామని చెపుతున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం ఆమె పట్టణంలో ప్రచారం చేశారు. నాయకులు కోదండరామయ్య, గోపాల్ యాదవ్, అజీజ్, ముని, సాయి, అశోక్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేర్నాటి, పర్వతరెడ్డిని గెలిపించండి..

ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి, పర్వతరెడ్డికి ఓట్లు వేయాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బత్తిన విజయ్‌కుమార్ అభ్యర్థించారు. పట్టణంలోని సన్నత్‌నగర్‌లో సచివాలయ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డితో కలసి ఆయన ప్రచారం చేశారు. ఆయన వెంట కోదండరామయ్య, గిరిబాబు, విజయ్‌బాస్కర్‌రెడ్డి, తాజుద్దీన్, అజీజ్‌ఖాన్ తదితరులున్నారు.

అఖండ విజయానికి కృషిచేద్దాం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అఖండ విజయానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేయాలని వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు పేర్కొన్నారు. బాలాయపల్లి మండలంలోని సిద్ధాగుంట, తాళ్లపల్లె గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళీమోహన్‌రెడ్డి, నాయకులు మల్లెమాల గోపీకృష్ణారెడ్డి, వేళ్ల సురేంద్ర, చెలికం చిరంజీవిరెడ్డి, రాఘవరెడ్డి, రాజారెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త సహకరించాలని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

పేర్నాటి, పర్వతరెడ్డిని ఆశీర్వదించండి

సైదాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఆశీర్వదించాలని జేసీఎస్ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ ఓటర్లను అభ్యర్థించారు. అలాగే కలిచేడులో ఎంపీపీ పెంచలమ్మ, సర్పంచ్ సురేష్ ముమ్మరంగా ప్రచారం చేశారు.

అఖండ విజయం అందించాలి

నాయుడుపేటటౌన్: వైఎస్సార్ సీపీ మద్దతుతో పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అఖండ విజయం అందించాలని ఆ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో వైస్ ఎంపీపీ నెలవల మమత, కట్టా భవానీశంకర్ రెడ్డి తదితరులతో కలసి ప్రచారం చేశారు. బీసీ సంక్షేమ సంఘ నాయకులు చెందేటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ధనలక్ష్మి పార్టీ నాయకులతో కలసి పలు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు.

రాపూరులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రాపూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు. దందోలు నారాయణరెడ్డి, పాపకన్ను దయాకర్‌రెడ్డి, నెల్లూరు రవీంద్రారెడ్డి, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, కలపాటి మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, శంకరయ్య, దమ్మాయి రమణయ్య, వరబాబు, డాక్టర్ ఖాదర్‌బాషా, గౌస్‌పీర్, బాబు, మస్తాన్, మురళీమోహన్‌రెడ్డి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ చెన్ను బాలకష్టారెడ్డి పిలుపునిచ్చారు.

ఏకొల్లులో వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం

దొరవారిసత్రం: ఏకొల్లు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునస్వామినాయుడు, మణెయ్య, అనిల్‌కుమార్, వెంకటయ్య, రమణయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

చిల్లకూరు: వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం ఆ పార్టీ నాయకులు కోరారు. మండలంలోని బల్లవోలులో వారు ప్రచారం చేశారు. నాయకులు మారంరెడ్డి అమరనాథ్‌రెడ్డి, దువ్వూరు కిరణ్ కుమార్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



గూడూరు: ప్రచారం చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవసేనమ్మ



వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): సిద్ధాగుంటలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌రావు



నాయుడుపేటటౌన్: ప్రచారం చేస్తున్న ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా రమణారెడ్డి



నాయుడుపేటటౌన్: ప్రచారం చేస్తున్న ఎంపీపీ ధనలక్ష్మి

పేర్నాటి, పర్వతరెడ్డికి మద్దతివ్వండి

ఓజిలి: మండలంలోని ముమ్మాయపాళెంలో పేర్నాటి, పర్వతరెడ్డికి మద్దతుగా సచివాలయం కనీనర్ ఎద్దు పెంచలయ్య, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ పాకనాటి ప్రవీణ శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ నేత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే అందరి మద్దతు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవయ్య

పెళ్లకూరు: రాష్ట్రంలో 2019 నుంచి ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా అన్నీ వర్గాల ప్రజలు వైఎస్సార్ సీపీకే మద్దతు తెలుపుతూ సీఎం జగనన్నను మనసారా దీవిస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు కిలివేటి సంజీవయ్య అన్నారు. చిల్లకూరులో శుక్రవారం డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి గృహప్రవేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య విలేకర్లతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్నీ వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారు. జగనన్న సుపరిపాలనలో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఓటర్లందరూ జగన్‌మోహన్‌రెడ్డిని మనసారా ఆశీర్వదిస్తారని చెప్పారు. ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీని అందించేందుకు ఓటర్లంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన వెంట ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, నాయకులు బైనా మల్లికార్జున్‌రెడ్డి, కటకం జయరామయ్య, కోటంబేటి రమణయ్య, సురేష్‌రెడ్డి, దశరథ రామిరెడ్డి, చంద్రయ్యనాయుడు, రఘునాయుడు, చెంగయ్య, బాలు, అశోక్, గురవయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు



ప్రశ్నపత్రాలను భద్రపరుస్తున్న చీఫ్‌లు

నాయుడుపేటటౌన్: ఇంటర్ పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాలు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. వీటిని చీఫ్ కస్టోడియన్ అధికారి జీఎం మాధవి సారథ్యంలో పరీక్షల చీఫ్‌లు బండిళ్లను పరిశీలించి, పోలీస్‌స్టేషన్‌లోని లాకర్‌లో భద్రపరిచారు. ఈ సందర్భంగా కస్టోడియన్ విలేకరులతో మాట్లాడుతూ నాయుడుపేటలో పెసల గుర్రప్పశెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకులం, శ్రీవేమ కళాశాలలో ఇంటర్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి మొత్తం 1,865 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆమె చెప్పారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4 తేదీవరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నాయుడుపేటటౌన్: సావిత్రి బాయిపూలే వర్ధంతి సందర్భంగా పలు సంఘాల నాయకులు ఆమెకు నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘ అధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సావిత్రి బాయి, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం సత్యం, సమానత్వం అన్న సంస్థను స్థాపించి అప్పటి నుంచి అంటరానివారిగా పరిగణిస్తున్న వెనుకబడిన వర్గాల వారి అభ్యున్నతికి ఆమె కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నియోజవర్గ అధ్యక్షుడు జువ్వలపాటి మస్తాన్, ఉపాధ్యక్షుడు ఎస్ రామయ్య, నాయకులు వినుకొండ శివ, ఎస్‌కే షరీఫ్, నూర్‌బాషా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అత్త కాపులూరు సీతమ్మను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శుక్రవారం పరామర్శించారు. సీతమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటోంది. దీంతో వెంకటసుబ్బారెడ్డి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే సీతమ్మ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, కృష్ణయ్య ఉన్నారు.

నులి పురుగులను నివారించండి



అంగన్‌వాడీ సిబ్బందికి మాత్రలు అందజేస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ, మండల వైద్యాధికారి

సైదాపురం: పిల్లల్లో నులిపురుగులను నివారించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సైదాపురం, గిద్దలూరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యులు, సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల14వ తేదీన మండలంలో నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఒకటి నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సుగల వారందరూ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకునేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని ప్రభుత్వం, ప్రైవేట్, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఆల్‌బెండజోల్ మాత్రలను వేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి జనార్దన్‌రావు, ఎంఈఓ దయాకర్ పాల్గొన్నారు.

నులిపురుగులను నివారిద్దాం

చిల్లకూరు: మండలంలో ఈ నెల 14వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, చిన్నారుల్లో నులిపురుగులు నివారిద్దామని మండల వైద్యాధికారి బావనారాయణ పిలుపునిచ్చారు. చిల్లకూరులోని పీహెచ్‌సీలో శుక్రవారం మండలంలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులు, ఎంఈఓతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరు నెలల బిడ్డ నుంచి ఐదేళ్ల వరకు సగం మాత్రను ఇవ్వాలని, ఆ తరువాత 17 ఏళ్ల వయస్సు వరకు ఒక మాత్రను తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. చిల్లకూరు, చింతవరం, వరగలి, వల్లిపేడు పీహెచ్‌సీల వైద్యులు పావని, గీతామణి, ప్రసన్నరాణి ఎంఈఓ శ్రీహరి పాల్గొన్నారు.

ఈ క్రాప్ లబ్ధిదారుల జాబితా విడుదల

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని అన్ని ఆర్బీకే కేంద్రాల్లో పంట నమోదు చేసుకున్న లబ్ధిదారుల జాబితా విడుదల చేశామని శుక్రవారం ఏఓ కవిత తెలిపారు. ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు ఆర్బీకే కేంద్రాల్లో లబ్ధిదారుల జాబితాను పరిశీలించుకోవాలని సూచించారు. 13 నుంచి 17వ తేదీ వరకు లబ్ధిదారుల జాబితాల్లో సవరణలు జరుగుతాయని, రైతులు తప్పులు ఒప్పులు ఉంటే ఆయా ఆర్బీకే కేంద్రాల్లో సవరించుకోవాలని చెప్పారు.

వెంకయ్యకు ఘన స్వాగతం



గూడూరు రైల్వేస్టేషన్‌లో వెంకయ్యనాయుడు

గూడూరు: నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకుని చెన్నై వెళుతున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడికి గూడూరు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన్ని పలువురు బీజేపీ నాయకులు కలిశారు.

చట్టాలపై అవగాహన

వాకాడు: మండలంలోని వెంకటరెడ్డిపాళెంలో శుక్రవారం కోట జేఎంఎఫ్‌సీ కోర్టు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి, చట్టాలపై అవగాహన కల్పించారు. సదస్సులో మేజిస్ట్రేట్ భరత్‌కమల్ పాల్గొని, వివిధ రకాల చట్టాలు, రుణపత్రాలు తదితరాలపై ప్రజలకు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘునాథ్, న్యాయవాదులు అశోక్‌కాంబ్లే, దిలీప్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాయుడుపేటటౌన్: పెన్నేపల్లె 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈఈ ఆర్ శేఖర్ శుక్రవారం తెలిపారు. దీంతో నాయుడుపేట పట్టణంతోపాటు మేనకూరు, జువ్వలపాళెం, విన్నమాల, పలు గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: పట్టణంలోని మన్నేముత్తేరి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేస్తున్న కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ ఖాదర్‌బాషా శుక్రవారం తెలిపారు. పట్టణంలోని వాకాటి నారాయణరెడ్డి నగర్, కస్పారెడ్డిపాళెం, డేగలపాళెం, కేఆర్‌పీ కాలనీ, మెయిన్ బజారు, వనంతోపు, సాయినగర్‌లో కొంతభాగం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వెంకటగిరి: పట్టణంలోని పాల కేంద్రం సెంటర్ 33 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లె మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వెంకటగిరి ట్రాన్స్‌కో డీఈఈ మునిరవిచంద్ర శుక్రవారం తెలిపారు.

హక్కుల కోసం పోరాడాలి



మాట్లాడుతున్న అజిత



మాట్లాడుతున్న డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి



క్రీడా పోటీల్లో పాల్గొన్న మహిళలు

వెంకటగిరి: మహిళలు సమానత్వం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని వెంకటగిరి పౌర సమితి అధ్యక్షురాలు, న్యాయవాది ఎంవీఎస్ గిరిజా కుమారి తెలిపారు. స్త్రీవిముక్తి సంఘటన ఆధ్వర్యంలో స్థానిక వీఆర్‌జేసీ జూనియర్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో ఎన్నోరకాలుగా వేధింపులకు గురవుతున్న మహిళలను భార్యగానే గాక, తల్లిగా, చెల్లిగా, అక్కగా ప్రతి పురుషుడు గౌరవించాలన్న చైతన్యం ఎంతో అవసరమని తెలిపారు. స్త్రీవిముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజిత మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగించే వారితోనే మహిళలు రోజు రోజుకీ ఛిద్ర అవుతున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాల మత్తు, సినిమాలు, ఇంటర్‌నెట్‌లో అశ్లీల చిత్రాలను చూసి యువత పలు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. భద్రతతో కూడిన మెరుగైన సమాజం కోసం మహిళలు సంఘటితం కావాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌జేసీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రయ్య యాదవ్, ఝాన్సీ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చరిత్ర సృష్టించాలి

పెళ్లకూరు: సాంకేతిక విద్యారంగాల్లో రాణిస్తున్న నేటితరం మహిళలంతా చరిత్రలో నిలిచిపోయేలా అత్యున్నత స్థితికి ఎదిగి, చరిత్ర సృష్టించాలని నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెళ్లకూరులోని చాగణం ట్రస్టు ప్రాంగణంలో మహిళా పోలీసులు, పొదుపు మహిళలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులతో కలిసి మహిళా దినోత్సవం జరుపుకున్నారు. మహిళలకు పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉన్నత విద్యనభ్యసించి పురుషులతో సమానంగా మంచి ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఒకపక్క తల్లిగా, సోదరిగా, గృహిణిలా సేవలు అందిస్తూ మరో పక్క సమాజ రుగ్మతలను ఎదిరిస్తూ ఆర్థికాభివృద్ధి సాధన వైపు మహిళలు అడుగులు వేయడం చాలా సంతోషమన్నారు. నాయుడుపేట సీఐ సోమయ్య, ఎస్ఐ కృష్ణారెడ్డి, ఈసీఓ సీతారామయ్య, ఆర్ఐ సంతోషి, పీడీ మహలా, ఏపీఎం మునిరాజయ్య, ఏఎస్ఐలు సుబ్రమణ్యం, మునస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పక్కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు



చిల్లకూరులో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

చిల్లకూరు: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పక్కాగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. చిల్లకూరు మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 31 పంచాయతీల్లో 1,842 మంది పట్టభద్రులుండగా 71 మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా ఉన్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఓటర్లు ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ స్వర్ణ, గూడూరురూరల్ సీఐ దశరథరామారావు, పాఠశాల హెచ్ఎం కోదండరామయ్య ఉన్నారు.

జగనన్న మహిళా మార్ట్‌లు ప్రారంభించాలి



ఏపీఎం జమునారాణిని అభినందిస్తున్న ఏపీడీ ప్రభావతి, డీపీఎం వనజాక్షి, సిబ్బంది

వెంకటగిరిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న వెసులుబాటును సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో జగనన్న మహిళా మార్ట్‌లను త్వరితగతిన ప్రారంభించాలని ఏపీడీ ప్రభావతి పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో వెంకటగిరి, బాలాయపల్లె, డక్కిలి మండలాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళాభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పొదుపు మహిళలు జీవనోపాధి పెంపొందించుకునేందుకు నాణ్యమైన సరుకులు తక్కువ ధరలకు అందించే దిశగా పొదుపు గ్రూప్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జగనన్న మహిళా మార్ట్‌లను సద్వినియోగం చేసుకోని ఆర్థికాభివృద్ధి చెందాలని సూచించారు. అలాగే మహిళలకు పంపిణీ చేసిన రుణాల రికవరీ సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో జరిగిన వేడుకల్లో వెంకటగిరి నుంచి ఉత్తమ మహిళగా ఏపీఎం జమున ఎంపికైంది. ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, సీఈఓ ఇంతియాజ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఏపీఎం జమున రాణిని ఏపీడీ ప్రభావతి, డీపీఎం వనజాక్షి, సిబ్బంది పూలమాలలు, శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీ ఆదినారాయణ, డక్కిలి ఏపీఎం పోలమ్మ పాల్గొన్నారు.